జిల్లా వ్యాప్తంగా మొదటి రోజు ఇంటర్మీడియేట్ పరీక్షలు ప్రశాంతం

ఇరువురు మాల్ ప్రాక్టీస్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియేట్ బోర్డు రీజనల్ ఇన్‌స్పెక్షన్ ఆఫీసర్ (ఆర్.ఐ.ఓ) ఎస్.వి రమణరాజు తెలిపారు. బుధవారం నిర్వహించిన తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, వోకేషనల్ పరీక్షలకు గాను 22,413 మంది విద్యార్థులు హాజరు కావాల్సి వుండగా 987 మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 21,426 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయడంతో 95.6 శాతం నమోదు అయ్యిందన్నారు. ఈ పరీక్షా కేంద్రాలను పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో వుంచి పటిష్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ పరీక్ష కేంద్రాలన్నింటిని ఆన్ లైన్ స్ట్రీమింగ్ ద్వారా జిల్లా ఆర్.ఐ.ఓ కార్యాలయం నుండి, విజయవాడ నుండి రాష్ట్ర ఇంటర్మీడియేట్ బోర్డు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరీక్షా కేంద్రాల అధికారులకు తగు సూచనలు ఇచ్చారన్నారు. తనతో పాటు నలుగురు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారన్నారు. స్క్వాడ్ బృందాలు పులివెందుల పరీక్షా కేంద్రంలో ఒకరిని, రాయచోటి పరీక్షా కేంద్రంలో ఒకరిని మాల్ ప్రాక్టీస్ కేసు క్రింద డిబార్ చేశామన్నారు.

17న చలో విజయవాడను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మదనపల్లి: రాష్ట్ర వ్యాపితంగా స్కీం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వల్రి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆ మేరకు బుధవారం ఏఐటీయూసీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ కుమార్ ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి దేవ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా మార్చి 17వ తేదీన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ,ఆశా, మిడ్డేమీల్స్, స్కూల్ స్వీపర్స్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కనీస వేతనం అమలు చేయాలని కోరుతూ విజయవాడలో మహా ధర్నా కార్యక్రమలో అన్నమయ్య జిల్లా నుంచి పెద్ద ఎత్తున స్కీం కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. అంగన్వాడీలకు తెలంగాణ ప్రభుత్వం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా వేతనాలు ఇస్తామన్నా హామీని అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. చివరకు వేతనాలు, బిల్లులు కూడా చెల్లించడం లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని,కనీస వేతనం 26వేలు ఇవ్వాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న ఆశా కార్యకర్తలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి, గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. మిడ్డేమీల్స్ కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, వేతనాలు పెంచాలని, పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని, స్కూల్ స్వీపర్స్ కు వేతనాలు పెంచి, పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మల్లికార్జున, శివ, సురేందర్ నాయక్, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తమ ఇంటి స్థలాలను అక్రమదారుల నుంచి తిరిగి ఇప్పించి మాకు తగు న్యాయం చేయాలని అనిమెల వీరగోవిందు జిల్లా అధికారులను వేడుకున్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించి, న్యాయం చేయాలని కోరుతామ న్నారు ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ కడప నగరంలోని 2001 లో తారక రామ రావు నగర్లో ఫ్లాట్ నెంబర్లు 41, 42 సెంటు చొప్పున రెండు ఫ్లాట్లు నా భార్యకి, నా చెల్లెలికి ప్రభుత్వం ఇవ్వడం జరిగింది అన్నారు. అప్పట్లోనే ఇంటి నిర్మాణానికి బేస్ మట్టం వేశామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కేవలం బేస్మటం స్థాయి వరకే నిర్మించామన్నారు. కంచె చేను వేసినట్లు ఆ స్థలం పక్కింటి వారే కాజేశారాని బాధను వ్యక్తం చేశారు. వెంకట రమణ అలియాస్ బాబు అండదండలతో శాంతమ్మ అన్యాయంగా తన ఇంటి స్థలాలను కాజేశారని అనిమేల వీరగోవింద్ బాధను వ్యక్తం చేశారు. మా స్థలంలో మేము నిర్మించిన బేస్ మటం పైన ఏకంగా గోడలు నిర్మించి రేకులు కూడా వేసి మమ్ములను ఇబ్బందికి గురిచేస్తున్నారని ఆరోపించారు. మా స్థలం కబ్జా చేసిన అక్రమ దారులు పై చర్యలు తీసుకొని, అక్రమనలకు పాల్పడిన వారు మాపై తప్పుడు కేసులు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు ఈ స్థలం సంబం ధించిన పూర్తి ఆధారాలు మా దగ్గర ఉన్నాయి అలాగే మీ దగ్గర ఆధారాలు ఉంటే అధికారులకు చూపించాలని కోరారు. అలాగే స్థానికులు మాపై దాడి చేసేందుకు తెలుస్తుందని మాకు వారి నుంచి ప్రాణహని ఉంది మాకు రక్షణ కల్పించాలని కోరుతున్నామన్నారు. అదే కాకుండా మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించి మాకు తగు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు. కార్యక్రమంలో అనిమల రవికుమార్ పాల్గొన్నారు.

17న చలో విజయవాడ ధర్నాను విజయవంతం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర -రాజంపేట: ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై 17న చలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సికిందర్ అన్నారు. గురువారం ఏఐటియుసి కార్యాలయంలో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమ్మవడి, ఇల్లు, ఇంటి స్థలాలు, వైయస్సార్ చేయూత, విద్యా దీవెన ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం గా ఉత్తీర్ణత పొంది ఆశాలుగా పనిచేస్తున్న వారికి ఏఎన్ఎంల ఉద్యోగాలలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలు ఫణంగా పెట్టి కరోనాతో మరణించిన ఆశాకార్య కర్తలకు 10 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు.కరోనా తోమరణించిన ఆశా కుటుంబంలో ఒకరికి ఆశా ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్లో ఉన్న కరోనా ప్రత్యేక అలవెన్స్ 6000 రూపాయలు తక్షణం చెల్లించాలన్నారు. ఆశాల పేస్ రికగ్నేషన్, సచివాల యాలకు బదలాయింపు ఉపసంహరించు కోవాలన్నారు. విజయవాడలో జరుగుతున్న సామూహిక ధర్నా కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు . అంగన్వాడీ మధ్యాహ్న భోజన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

వీధి కుక్కల..స్వైర విహారం.!

నిన్న ఏడేళ్ల బాలుడు, నేడు ఉపాధ్యాయుడు చౌదయ్య - వరుస ఘటనలతోనైనా అధికారులు పాఠాలు నేర్చేనా.? భయంతో హడలెత్తిపోతున్న పట్టణ ప్రజానికం - శునకాల సంతాన నియంత్రణకు ఏటా రూ.లక్షల ఖర్చు- శస్త్ర చికిత్సలు కేవలం కాగితాలపైనే.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు పూర్తి భిన్నం - రక్షణ కల్పించాలంటూ పట్టణ ప్రజలు వేడుకోలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీలో వీధి సింహాలు విజృంభిస్తున్నాయి.అభం శుభం తెలియని చిన్నారులు.. సామాన్యులపై పంజా విసురుతున్నాయి. మూకుమ్మడిగా దాడికి పాల్పడుతున్నాయి. హైదరాబాద్ అంబర్ పేటలో నాలుగేళ్ల బాలుడు పై వీధి కుక్కలు దాడి చేయడంతో బాలుడు మృతి చెందిన సంఘటన రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం రేపింది.ఈ ఘటన మరువక ముందే అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీలో మంగళవారం నలంద స్కూల్ సమీపంలో ఏడేళ్ల బాలుడు ధనుష్‌పై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో తిరుపతి ఎలిహెూస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే బుధవారం ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న చౌదయ్య ఉదయం రూము నుండి టీ తాగేందుకు బయటకు రావడంతో వీధి కుక్క దాడి చేసి గాయపరిచింది. రెండు రోజులుగా రాజంపేట పట్టణంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. జరుగుతున్న వరుస సంఘటనలతోనైనా మున్సిపల్ సంస్థ అధికారులు పాఠాలు నేర్వడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.నగరంలో ఏ వీధిలో చూసినా కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కుక్కలను నియంత్రించేందుకు మున్సిపల్ సంస్థ ఏటా రూ, లక్షలు ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు చెబుతున్నా.. నియంత్రణ కాగితాలకే పరిమితమైంది. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్ప ఇతర సమయాల్లో ఈ సమస్యపై అధికారులు సమీక్ష కూడా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

జిల్లాతో పాటు రాజంపేట పట్టణంలోనూ కుక్కల బెడద తీవ్రంగా ఉంది. వాటి సంఖ్య రోజురోజుకు పెరగడం తప్ప తగ్గడం లేదు. వీటిని నియంత్రించే విషయంలో మున్సిపల్ సంస్థ ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. ఎక్కడపడితే అక్కడ మాంసం ముక్కలు వేయడం, కుళ్ళిన వ్యర్థాలు, తిను బండారాలు పడేయటం వంటివి చేస్తున్నడంతో వాటిని తిని వ్యాధుల బారిన పడుతున్నాయి. మరికొన్ని నడుచుకుంటూ వెళ్లే వారి చేతిలో సంచి ఉంటే చాలు వెంటపడి లాక్కునే ప్రయత్నం చేస్తున్నాయి.అంతేకాదు అరుస్తూ వెంబడిస్తున్నా యి. వీధి కుక్కల సంఖ్య అంతకంతకు పెరుగుతున్న..

నిరోధించడంలో మున్సి పల్ సంస్థ ప్రజారోగ్యం విఫలమవుతోంది. కుక్కలు ఎనిమిది నెలల వయసులోనే సంతానోత్పత్తి శక్తి కలిగి ఉండడం, ఏడాదికి రెండు పర్యాయాలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉండడంతో వీటి సంఖ్య గానియంగా పెరుగుతోంది. ఒక కుక్క ఏడాదిలో 40 కి పైగా పిల్లలకు పైగా జన్మనిస్తుంది. మున్సిపల్ సంస్థ అధికారులు శునకాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంటున్నప్పటికీ ప్రజలకు కుక్క కాట్లు తప్పడం లేదు. నగరం, పట్టణాల్లో కుక్కలకు టీకా వేయడం, సంతాన నిరోధక శస్త్ర చికిత్స చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నప్పటికీ ఆచరణలో అమలకు నోచుకోవడం లేదు.ఫలితంగా ప్రజలు కుక్కకాటుకు గురవుతున్నారు.

నియంత్రణ చర్యలేవి.!: వీధి కుక్కల సంఖ్య అంతకంతకు పెరుగుతున్న.. నిరోధించడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారు.కుక్కల పట్టే వేటకు మున్సిపల్ సంస్థ ఏటా రూ, లక్షల రూపాయలు ఖర్చు చేస్తుంది. కానీ వాటి నివారణ మాత్రం ఎక్కడా కనిపించడం లేదు.పట్టణంలో కుక్కలు పట్టుకునేందుకు ఎనిమల్ కేర్ ప్రోగ్రాం కింద చర్యలు తీసుకోవాలి. పట్టణ వ్యాప్తంగా ఉన్నటువంటి కుక్కలను పట్టుకుని, వాటి సంతానం తగ్గించేందుకు శస్త్ర చికిత్సలు చేశామని అధికారులు చెబుతున్న.. అది కేవలం కాగితాల మీద తప్ప.. ఎక్కడ కుక్కలు పట్టుకున్న దాఖలాలు లేవు. పైగా ఒక్కో కుక్కను పట్టుకునేందుకు మున్సిపల్ సంస్థ ఇంచుమించు రూ 800 రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది.ఇలా ప్రతి ఏడాది రూ లక్షల రూపాయలు కుక్కలను పట్టుకోవడానికి వెచ్చిస్తున్నా.. నగరంలో వీధి కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి.రాత్రి అయిందంటే చాలు వీధుల్లో వెళ్లడానికి ప్రజలు భయపడుతున్నారు.

డాక్టర్లు, ఆపరేషన్ థియేటర్లు కరువే: కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసేందుకు ఆపరేషన్ థియేటర్లు, డాక్టర్ల కొరత కూడా ఉంది. ఆపరేషన్ థియేటర్ ఉంటే డాక్టర్ ఉండరు,డాక్టర్ ఉంటే ఆపరేషన్ థియేటర్ ఉండదు. పైగా కుక్కకు కుటుంబ నియంత్రణ చేశాక ఒక రోజంతా ఆసుపత్రిలోనే పరిశీలనలో ఉంచి, దానికి తగినంత ఆహారం అందించి మరుసటి రోజు వదిలేస్తారు.

వీధి కుక్కలు యమ డేంజర్: కుక్క కాటు వల్ల వైరస్ కాలు నుంచి శరీరంలోకి ప్రవేశించి తర్వాత రోజుకు అర సెంటీమీటర్ చొప్పున పైకి ఎగబాకుతుంది. ఇది నరాలు, మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతోంది.జ్వరం, తలనొప్పి, వాంతులు, తొలి దశలో పిచ్చిగా ప్రవర్తించడం, మనసులను గుర్తించలేకపోవడం, నోటిలో నుంచి నురుగు, గొంతు పట్టేయడం,ఊపిరి ఆడక పోవడం వంటివి రెండో దశలో కనిపిస్తాయి.ఇక మూడో దశలో పూర్తిగా కోమాలోకి వెళ్లి రెండు మూడు రోజులు మృత్యువాత పడుతుంటారు.

సాధ్యమైనంతవరకు వీటికి దూరంగా ఉండటమే ఉత్తమం. ఒకవేళ ఒక్క కరిస్తే.. వెంటనే ధారగా కారుతున్న రక్తాన్ని నీటిలో పది నుంచి పదిహేను నిమిషాల పాటు శుభ్రం చేయాలి. రక్తం కారుతున్న..గాయం పై కట్టు కట్టకూడదు. మట్టి, పసుపు, ఆకుపసురు వంటివి పోయకూడదు. ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళ్లి యాంటీ రేబిస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. కరిచిన తర్వాత ఒకటి, ఆ తర్వాత 3,7,14,28 రోజుల్లో వ్యాక్సిన్ వేయించుకోవాలి. ఇటువంటి తరుణంలో మున్సిపల్ అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కోదండరామస్వామి కల్యాణోత్సవానికి పటిష్ట ఏర్పాట్లు : జేసీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో ఏప్రిల్ 5 న జరిగే శ్రీ సీతారాముల కల్యాణోత్సవం నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఒంటిమిట్టలో ఏప్రిల్ 5న జరిగే శ్రీ కోదండరామస్వామి వారి కల్యాణోత్సవం నిర్వహణకు సంబంధించి కల్యాణోత్సవం వేదిక, శ్రీ కోదండరామస్వామి దేవస్థానం వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై మున్సిపల్ కమీషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్‌తో కలసి క్షేత్రస్థాయిలో జేసి సాయికాంత్ వర్మ పరిశీలించి తగు సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. ముఖ్యంగా ఏప్రిల్ 5వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో ప్రణాళికాబద్దంగా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు గాను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు జిల్లా అధికారులకు ప్రత్యేక విధులను కేటాయించారని.. కేటాయించిన విధులను చిత్త శుద్ధితో వారు నిర్వహించాలన్నారు. కళ్యాణోత్సవానికి సంబంధించి ఆలయం నుండి కళ్యాణ వేదిక వరకు.. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లా యంత్రాంగం తరపున వివిధ శాఖల అధికారులకు, టిటిడి తరపున ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులకు వివిధ రకాల బాధ్యతలు అప్పగించడం జరిగిందని.. వారంతా సమన్వయంతో అప్పజెప్పిన బాధ్యతలను సంపూర్తి చేసి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు ధర్మచంద్రా రెడ్డి, వెంకటరమణ, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా పీడీలు యదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, రామమోహన్ రెడ్డి, డీఎస్పీ శివారెడ్డి, సమగ్ర శిక్ష ఏపిసి ప్రభాకర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, డిటిసి మీరాప్రసాద్, ఆర్టీసీ ఆర్ఎం ప్రసాద్ రెడ్డి, సమాచార శాఖ ఏడి వేణుగోపాల్ రెడ్డి, తితిదే సివిల్ విభాగం ఈఈ సుమతి, డీఈ రామమూర్తి, విద్యుత్తు విభాగం డీఈ చంద్రశేఖర్, డిప్యూటీ ఈవో నటేష్ బాబుతదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వే పక్కాగా నిర్వహించాలి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : మండలంలో భూములు రీ సర్వే పక్కాగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్యా పేర్కొన్నారు బుధవారం మండలం లోని కస్తూరి రాజు గారి పల్లి పంచాయతీలోని పిచ్చుకుంటపల్లి సిద్దిరాజు గారి పల్లి గ్రామాలలో భూమి రి సర్వే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ భూములు కచ్చితంగా రీసర్వే చేయించుకొని వారి వారి పట్టాలు పొందాలని ఆయన సూచించారు. అలాగే పిచ్చుకుంటపల్లి గ్రామ పరిధిలో 300 ఎకరాలు భూమి పట్టా ఒకరి పేరుతో అనుభవం మరొకరు పేరుతో ఉందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఈ విషయాన్ని వెంటనే పరిష్కరిం చాలని రెవెన్యూ సిబ్బందికి సర్వేర్ కు ఆదేశించారు. అలాగే మండలంలో ఇల్లు పట్టాలు ఎంతమందికి ఇచ్చారు ఎన్ని ఇల్లు నిర్మాణంలో ఉన్నాయి ఆయన అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లేకుండా బిల్లులు సిమెంటు అందించి పక్కా గృహాలు త్వరితనే పూర్తి చేయాలని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో డిఐ ఉపేంద్ర జిల్లా సర్వే రాజు ఇన్చార్జి తాసిల్దార్ నరసింహులు మండల సర్వే కరిముల్లా సర్పంచ్ సిద్ధగా నాగిరెడ్డి విఆర్ఓ లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థుల సమస్య లు పరిష్కారం కోసం స్థానిక కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఇంటర్మీడి యట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగు తోందన్నారు. ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాసేందుకు ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ కు 08561 293006 ఫిర్యాదు చేయవచ్చునన్నారు. కంట్రోల్ రూమ్ నందు పిఆర్ఓ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ట్రాన్స్కో, పోలీస్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. కావున జిల్లాలోని ఇంటర్మీడి యట్ విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు ఇంటర్ పరీక్షలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కోసం కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి పరిష్కరించుకోవచ్చు నన్నారు.

యువగలం పాదయాత్రకు అడుగడుగునా నీరాజనం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : యువగలం పాదయాత్రలో అడుగడుగునా నీరాజనం పడుతున్నారని యువకులు మహిళలు వృద్ధులు చిన్నారులు సైతం పాదయాత్రలో లోకేష్ కు కలిసి అభినందనలు తెలుపుతున్నారని కడప టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యువగలం పాదయాత్ర 43వ రోజు సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరిగిన యువగలం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తో కడప టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డిలు కలిసి పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో అవలంబిస్తున్న విధానాలపై ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ముందుకెళుతున్నారని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే బీసీలకు అన్ని కావలసిన రిజర్వేషన్లు ఇస్తామన్నారు.

నేతల గుండెల్లో.. టెన్షన్ టెన్షన్.!

నేడే శాసనమండలి కౌంటింగ్- ఉత్కంఠంగా ఎదురుచూస్తున్న అభ్యర్థులు

విశాలాంధ్ర -రాజంపేట: మరికొద్ది సేపట్లో శాసనమండలి ఫలితాలు వెలుపడుతున్న నేపథ్యంలో నేతల గుండెల్లో టెన్షన్ మొదలైంది. సుమారు నెలరోజుల పాటు కంటిమీద కునుకు లేకుండా చేపట్టిన ప్రచారాలకు ఫలితం వస్తాదా లేదా అనే సందిగ్ధం మొదలైంది. అధికార, ప్రతిపక్ష, వామపక్ష పార్టీల తరపున బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరికి వారు ధీమాలో ఉన్నారు. ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో ఊహించిన స్థాయి కంటే పోలింగ్ శాతం పెరగడంతో ఎవరు కూడా గెలుపు ఓటములను అంచనా వేయలేకపోతున్నారు. అధికార పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటుకు నోటు ముడిపెట్టినప్పటికీ అంచనా తలకిందులు అయినట్లు ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిపక్ష పార్టీ తరఫున బరిలో నిలిచిన అభ్యర్థి కూడా అధికార పార్టీకి చెందిన అభ్యర్థికి ఏమాత్రం తీసుకోకుండా ముమ్మరంగా ప్రచారాలను నిర్వహించారు. మరోవైపు వామపక్షాలు బలపరిచిన అభ్యర్థులు ఇరువురు తనదైన శైలిలో ప్రజాసంఘాలను కలుపుకుని గెలుపే లక్ష్యంగా ప్రచార కార్యక్రమాలను హెూరెత్తించారు. వీరుతోపాటు స్వతంత్రంగా బరిలో నిలిచిన అభ్యర్థులు కూడా ప్రధాన పార్టీలకు గట్టి పోటీనే ఇచ్చారన్నట్లు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. పశ్చిమ రాయలసీమ శాసనమండలి ఎన్నికలు సంబంధించి ఉపాధ్యాయుల ఓటింగ్ అమాంతంగా పెరిగిపోయింది. ఓటుకు ఐదు వేలు నోటు ముడిపెట్టి భారీగానే పంపకాలు చేశారు. దీంతోపాటు పట్టభద్రులకు సంబంధించి ఓటింగ్ శాతం కూడా పెరిగిందని చెప్పడంలో సందేహం లేదు. ప్రధానంగా అధికార పార్టీకి చెందిన నేతలు ఈ ఎన్నికలను సెమీ ఫైనల్‌గా భావించి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతలు కూడా ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత అనే అస్త్రాన్ని వాడుకున్నారు. ఇటువంటి తరుణంలో మరి కాసేపట్లో వెలుబడుతున్న శాసనమండలి ఎన్నికల ఫలితాలలో ఎవరు విజయ కేతనాన్ని ఎగరవేస్తారో వేచి చూడాల్సిందే.!

ప్రమాదాల నివారణ కోసమే డివైడర్లు: డిఎస్పీ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ప్రమాదాల నివారణ కోసమే కడప-చెన్నై ప్రధాన రహదారిలో డివైడర్లు ఏర్పాటు చేస్తున్నామని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని కడప డీఎస్పీ వెంకటశివారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో 25 బారి కేడ్లను స్థానిక పోలీసుస్టేషన్‌కు వితరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడప డీఎస్పీ, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తమరాజు హాజరయ్యా రు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి బారికేడ్లను డొనేషన్ ఇవ్వడం మంచిపద్ధతి అని భారతి సిమెంట్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బారికేడ్ల వలన ట్రాఫిక్ సమస్య తొలగించవచ్చని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లో ఈ రోడ్డు రద్దీగా ఉంటుందని రద్దీని నివారించేందుకు ప్రమాదాలను నివారించేందుకు బారికేడ్లు డొనేషన్ చేయాలని ఆయన పారిశ్రామిక వేత్తలకు, ఫ్యాక్టరీ యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. భారతి సిమెంట్ వారు అబ్బిరెడ్డి ప్రతాప్, టెక్నికల్ ఆఫీసర్ కిరణ్‌కుమార్, కడప మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఒంటిమిట్ట భారతి సిమెంటు డీలర్ పాలెం పాండురంగారెడ్డికి ఒంటిమిట్ట పోలీసుల తరపున ఎస్ఐ మధుసూదన్‌రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది, భారతి సిమెంటు యజమాన్యం పాల్గొన్నారు.

అచ్చంనాయుడును కలిసిన లక్ష్మీ రెడ్డి కుటుంబం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: టిడిపి నాయకులు కడప జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అలంకాన్ పల్లె లక్ష్మీ రెడ్డి కుటుంబం బుధవారం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అచ్చం నాయుడు ను ఆయన నివాసంలో కలిసి శాలు వా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎమ్మెల్సీ ఎన్నికల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగిన పరిణామాలు మనం చూసాం కదా విచ్చలవిడిగా దొంగ ఓట్లు ఎక్కించడం వాలంటరీ వ్యవస్థ ద్వారా ఓటర్లను ప్రలోభాలను పెట్టడం వీటన్నింటినీ మనము రాబోయే ఎన్నికల్లో అధిగమించే విధంగా ముందుకెళ్లాలని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కొరకు విస్తృతం గా పోరాటాలు చేయవలసి వస్తుందని సూచించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న దౌర్జన్యం, అన్యాయ లపై విషయాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు మన్మోహన్ రెడ్డి, 49 వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీకి ఈ క్రాఫ్ జాబిత

విశాలాంధ్ర -లింగాల : రబీసీజన్ 2023లో రైతులు సాగుచేసిన పంటలను ఈ క్రాఫ్ చేయడం జరిగిందని ఏఓ రమేష్ తెలిపారు. లింగాల ఆర్‌బికెలో బుధవారం ఈ క్రాఫ్ జాబితాను సామజికతనికికోసం రైతుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండలవ్యాప్తంగా అన్ని ఆర్‌బికెలలో ఈ క్రాఫ్ జాబితాను రైతులకు అందు బాటులో ఉంచామన్నారు. రైతులు జాబితాను పరిశీలించి అక్షేపణలుంటే తెలియజేయాలన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



హోంగార్డు కుమారునికి నియామక పత్రం అందచేసిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ఇటీవల అనారోగ్యంతో మరణించిన వై.శ్రీనివాసులు (హెచ్ జి 207) తనయుడు వై.వెంకటేష్ కు కారుణ్య నియామకం క్రింద హోమ్ గార్డుగా నియామక పత్రాన్ని జిల్లా ఎస్పీ అన్బురాజన్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డి.ఎస్.పి బి.రమణయ్య, ఆర్.ఎస్.ఐ శ్రీనివాసులు, దివంగత హోంగార్డు సతీమణి వై.రమాదేవి పాల్గొన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి లోని హనుమనగుత్తి గ్రామ పంచాయతీలో గల బిస్మిల్లా బాద్, ఆర్అండ్ఆర్ కాలనీ, కెజివి పల్లె, హనుమనగుత్తి గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. దోమల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, పర్యవేక్షకులు దుద్దేల బాబురెడ్డి స్పష్టం చేశారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని వారు గుర్తు చేస్తూ ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఫాగింగ్ ద్వారా దోమలను నివారించవచ్చని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇంటర్ పరీక్షకు 8 మంది గైర్హాజరు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంగా జరిగిన మొదటి సంవత్సరం ఇంటర్మీడియేట్ పరీక్షకు సంబంధించి 134 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 8 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు ఇంటర్ విద్యార్థులు సాంస్క్రీట్, తెలుగు సబ్జెక్టులకు సంబందించి పరీక్షలు రాశారు. కాగా పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య సజావుగా ప్రారంభ మయ్యాయి. పరీక్షలలో మాస్ కాపీయింగ్‌కు చెక్ పెడుతూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇక్కడే సిట్టింగ్ స్క్వాడ్ తిష్ట వేసింది. డిపార్టుమెంటల్ అధికారి బి.దీప, చీఫ్ సూపరింటెండెంట్ త్రివిక్రమ్ రెడ్డి పరీక్షలను పర్యవేక్షించారు. కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని స్థానిక ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఇంటర్ పరీక్ష ప్రారంభం కావడంతో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు 79మంది, అందులో 5మంది గౌర్హాజరు అయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ అమల్లో ఉండటంతో ఎస్ఐ విద్యాసాగర్ గట్టి బందోబస్తు ఏర్పాటుచేసి ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభించారు. ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టా రు. ప్రిన్సిపల్ మూర్తి ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా బ్రహ్మంగారి మఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల, కస్తూరి బాయి గురుకుల కళాశాలలో విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు.

ఘనంగా "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం"

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర మరియు అర్థశాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డా.నరేష్ అధ్యక్షతన కామర్స్ అధ్యాపకులు శ్రీనివాసులు పర్యవేక్షణలో అంతర్జాతీ య వినియోగదారుల హక్కుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ పాత్రికేయులు పి.గురివిరెడ్డి పాల్గొని విద్యార్థులకు వినియోగదారుల హక్కుల గురించి అవగాహన కల్పించారు. వ్యాపార ప్రపంచానికి వినియోగదారుడు మూలస్తంభమని పేర్కొన్నారు. విద్యార్థులు వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాలను తెలుసుకొని పదిమందికి తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సులోచన, గురమ్మ, యంబడి ఈశ్వరయ్య, నరసింహా రెడ్డి, రవిచంద్ర, చైతన్య అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అఫ్జల్ ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని ఇబ్రహీం కలియుల్లా మస్జిద్ సమీపంలో ఉన్న బిలాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మరియు హెచ్ బి మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థుల సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ 2023, రక్తదాన శిబిరాన్ని వైఎస్ఆర్సిపి కడప నియోజవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, హరూన్ బజాజ్ ఎండి అహ్మద్ భాషా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ హజరత్ బిలాల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం వారు సైన్స్ ఫెయిర్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఉన్నారు. విద్యార్థిని విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనడం వల్ల వారి మేధో శక్తికి ఎంతో తోడ్పాటు నిస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుహేల్, వైఎస్ఆర్సిపి నాయకులు, జిల్లా, నగర అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ వర్కర్స్ పోరుబాట:ఏఐటీయూసీ



విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రజలకు అందుబాటులోవుంటూ సేవలందిస్తున్న అంగన్‌వాడీ, మధ్యాహ్నభోజన పథకం కార్మికులు, ఆశా తదితర స్కీం వర్కర్ల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక హెూచిమిన్ భవన్లో "చలో విజయవాడ" సంబంధించిన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రత్యక్ష సేవలందిస్తున్న వారిని పర్మినెంట్ చేసి కనీస వేతనాలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన ప్రభుత్వాలు సమస్యలను సృష్టిస్తోన్నాయని ఆరోపించారు. ఆశా వర్కర్లతో కోవిడ్ సర్వేలు, వైద్యసేవలు, వ్యాక్సినేషన్ వంటి పనులు ప్రభుత్వం అప్పగించింది. వీరిని ఫ్రంట్‌లైన్ వర్కర్లుగా గుర్తించినా కేంద్ర ప్రభుత్వం రూ.50 లక్షల బీమా పథకం అమలు చేయలేదన్నారు. కోవిడ్ కాలంలో ప్రాణాలను ఫణంగా పెట్టి సేవలందించిన ఆశాలకు చెల్లించే అదనపు అలవెన్స్ వెయ్యి రూపాయలు ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి నిలిపివేసింది. గర్భవతులను గుర్తించి ప్రతీనెలా చెకప్‌లు చేయించడం, ప్రభుత్వాస్పత్రుల్లో డెలివరీలు జరిగేలా చూడ్డం, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, గ్రామాల్లో మలేరియా, టైఫాయిడ్, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి సమాచారమివ్వడం, మందులు ఇవ్వడం వంటి పలు సేవలు వీరందిస్తున్నారు. అయినా వీరికి ప్రతినెలా పదివేలు గౌరవ వేతనం సక్రమంగా చెల్లించడం లేదన్నారు. కోవిడ్ వ్యాక్సినేషన్ వేయించడంలో ఆశా వర్కర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో వివిధ పథకాలకు కేటాయింపులు తగ్గించింది. దీంతో స్కీం వర్కర్లకు వేతనాలు సకాలంలో అందని పరిస్థితి ఏర్పడిం దన్నారు. స్కీం వర్కర్లకు ఉద్యోగభద్రత లేదు. ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యూటీ సౌకర్యాలు లేవన్నారు,పర్మినెంట్ చేయడం లేదన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. వేతనం, బిల్లులు ప్రతినెలా ఐదులోపు చెల్లించాలి. ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి. మధ్యాహ్న బోజన పథకం ప్రయివేటు సంస్థలకు అప్పగించరాదు. 90 శాతం నుంచి 60 శాతానికి తగ్గించిన కేంద్ర ప్రభుత్వ వాటాను మళ్లీ 90 శాతానికి పెంచాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు చెల్లించాలి. రిటైర్‌మెంట్ సదుపాయాలు కల్పించాలి. జీతంలో సగం పింఛన్ కింద చెల్లించాలని మార్చి 17 న విజయవాడలో మహా ధర్నా కార్యక్రమంలో స్కీమ్ వర్కర్స్ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు జీ.వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసీ.బాదుల్లా పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లలో సీమంతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం లోని 33వ డివిజన్‌లో బెల్లంమండి వీధి కేసి కెనాల్ కట్ట సచివాలయాలలో డివిజ న్లోని గర్భిణీ మహిళలకు సీమంతం, పిల్లలకు పౌష్టిక ఆహారం కార్యక్రమం నిర్వహిం చినట్లు 33వ డివిజన్ ఇంచార్జ్ గౌస్ బాషా (చాక్లెట్) తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి సెంటర్లలో పౌష్టిక ఆహారం గర్భిణీలకు పిల్లలకు అందిస్తున్న సందర్భంగా బుధవారం బెల్లంమండి వీధిలో కేసీ కెనాల్ కట్ట సచివాలయాల్లో చేపడుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంపూర్ణ ఆరోగ్య పథకం ద్వారా అంగన్వాడీ సెంటర్లలో సంపూర్ణ ఆరోగ్యం కిడ్స్ పంపిణీ కార్యక్రమం జరిగిందన్నారు. దీంతో పాటు పాలు గుడ్లు ప్రోటీన్స్ అందించడం జరిగిందన్నారు. ఎదుగుదల లేని పిల్లలకు సంబం ధించిన టాబ్లెట్స్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని గర్భిణీ స్త్రీలతో పాటు అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశ వర్కర్స్, ఏఎన్ఎంలు, ఉమెన్ ప్రొటెక్షన్ పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దొంగలు అరెస్టు

విశాలాంధ్ర-పెండ్లిమర్రి : పెండ్లి మర్రి మండలం నంది మండలం చెందిన అల్లు సుధాకర్, కోట శ్రీనివాసులు షేక్ హుస్సేన్ పీరా, పబ్బతి ఓబులేసు, ఖాజీపేట పూసల కొట్టలకు చెందిన మోటు శ్రీనివాసులు, బాల్నేని గంగయ్యను అరెస్ట్ చేసి వారి నుంచి రెండు గొడ్డళ్లు, రెండు మోటర్ సైకిల్లు, ఐదు సెల్ ఫోన్లు నాలుగు రాళ్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి వెంకట శివారెడ్డి మాట్లాడుతూ కడప రూరల్ సీఐ కె అశోక్ రెడ్డి, పెండ్లిమర్రి ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి వారి సిబ్బందితో నిన్నటిదినం పెండ్లిమర్రి మండలం, నంది మండలం దక్షిణ దిశలో ఏడు కిలోమీటర్ల వద్ద ఉన్న బావికోన కొండ దగ్గర 6 మంది ఎర్రచందనం దుంగలను భుజాన వేసుకుని తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. దీంతో వారు పోలీసులపైనే దాడి చేసి గొడ్డలతో రాళ్లతో దాడి చేయడంతో చాకచక్యంగా తప్పించుకుని అదుపులోకి తీసుకున్నామన్నారు. అలాగే ఈ కేసులో మిగతా ముద్దాయిల కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా కట్టడి కృషి చేసిన సిఐ అశోక్ రెడ్డిని, ఎస్ఐ, ఏఎస్ఐ, కానిస్టేబుళ్లను ఈ సందర్భంగా అభినందించారు.

యువగళం పాదయాత్రలో పాల్గొన్న ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తంబళ్లపల్లె నియోజికవర్గంలో జరుగుతున్న నారాలోకేష్ యువ గళం పాదయాత్రలో ప్రొద్దుటూరు టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తంబళ్ల పల్లిలో నారా లోకేష్‌తో కలిసి పాదయాత్ర లో దాదాపు 5కిలోమీటర్లు యువగళం పాదయాత్రలో ప్రవీణ్ కుమార్ రెడ్డి నడిచా రు. అనంతరం ప్రొద్దుటూరులో వైకాపా ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను ప్రవీణ్ కుమార్ రెడ్డి నారాలోకేష్ దృష్టికి తీసుకు వెల్లారు. యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని, రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పాదయాత్ర చేస్తున్నారని అన్నారు.

అంతర్జాతీయ కీర్తి అవార్డ్ పొందిన యోగా టీచర్

విశాలాంధ్ర-కాశినాయన : ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల్లో భాగంగా కరోనా సమయంలో కడప జిల్లా బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ ఐఏహెచ్‌వి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి మూడు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్స్ 8 లక్షల పైగా విలువ చేసేటివి ఎంఎల్ఏ అన్నావెంకట రాంబాబు చేతులమీదుగా అందించారు. బద్వేల్, గిద్దలూరు తాలూకాల్లో ఉండే పత్రిక విలేకరులు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వారికి కరోనా సమయంలో ఇమ్యూనిటీ పెరగడానికి దాదాపు 80,000 పైగా బ్యాక్ టు ద రూట్స్ వీరవల్లి సుధాకర్ ఆర్థిక సహకారంతో ఆయుర్వేద మాత్రలు పంపిణీ చేయడం జరిగింది ఐఏహెచ్‌వి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వారి ఆర్థిక సాయంతో బద్వేలు గిద్దలూరు తాలూకాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్95 ,800 మాస్కులు అందజేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నవచేతనా శిబిరాలు యోగా నిర్వహించారు. యువతకు నాయకత్వ లక్షణాలపై శిక్షణ, దాతల సహకారంతో తల్లి తండ్రి లేని పేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకోడానికి పుస్తకాలు మరియు విద్యా సామాగ్రి అందజేయడం అభాగ్యులకు బోజనాలు బట్టలుఅందించడం వంటి సేవ చేయడం, అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, అభాగ్యులకు మెడికల్ ట్రీట్మెంట్ చేయించడం,ఆపరేషన్ చేయించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కడప జిల్లా పొద్దుటూరు కు చెందిన మనం ఫౌండేషన్ వారు ఆన్లైన్ ద్వారా అంతర్జాతీయ కీర్తి అవార్డ్ 2023కు ఎంపిక చేసిన మనం ఫౌండేషన్ ఛైర్మెన్ డాక్టర్ కె చక్రవర్తి గారికి బి యస్ నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అవార్డు పొందినందులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు నడవాలని గిద్దలూరు, బద్వేల్ తాలూకా ప్రజలు ఆశీర్వదించారు.

రైలు నుంచి ప్రయాణికుడు మృతి

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని కమలాపురం సి.గో పూలాపురం రైల్వే మార్గం లోను ఎర్రవంక సమీపంలో రైలు నుంచి ప్రమాద సాతు ప్రయాణి కుడు మృతి చెందినట్లు రైల్వే ఎస్సై రారాజు తెలిపారు. మృతుడు చత్తీస్ గడ్‌కు చెందిన మన్‌రాజ్‌సింగ్ (39)గా గుర్తింపు అన్నారు. మృతుని దుస్తులలో లభ్యమైన ఆధార్ కార్డు ద్వారా చిరునామా లభించిందన్నారు. శవపరీక్షా నిమిత్తం కడప రిమ్స్ తరలించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం రైల్వేపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేసవిలో జాగ్రత్తలతో ఉపాధి పనులు

విశాలాంధ్ర - లింగాల : ఉపాధి కూలీలకు వేసవి సదు పాయాలు కల్పించి పనులు చేపడతామని డ్వామా ఏపిడి శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 16వ విడత సామజికతనికి బహిరంగసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతు 2022-2023 ఆర్థిక సంవత్స రానికి సంబంధించి 98లక్షల మందికి పనిదినాలు కల్పించాల్సి ఉండగా 68 లక్షలమందికి పని కల్పించమన్నారు. 2021-2022 ఆర్థిక సంవత్సరానికి సంబం దించి ఉపాధి హమి ద్వారా 8.27కోట్ల నిధులతో 819 పర్కులను నిర్వహించ మన్నారు. మొక్కల పెంపకంకు సంబంధించి మొక్కలు సంరక్షించక చనిపోయి నవాటికీ అయిన నిధులను రికవరికి ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, ఉపాధి ఏపిడి సుబ్బారెడ్డి, డివిఓ యోగనందరెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ మనోహరరెడ్డి, ఉపాధి సిబ్బంది, షోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రూ.6లక్షల రుణమాఫీ: తులసిరెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 6లక్షలలోపు రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని రాష్ట్ర మీడియా అధ్యక్షులు ఎన్.తులసీరెడ్డి, రాష్ట్ర పీసీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అన్నారు. బుధవారం ఒంటిమిట్టలో రాజంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు ఇంట్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్.తులసీరెడ్డి, జంగాగౌతమ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తుందని సీమాంధ్రను స్వర్ణాంధ్రగా చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయం గిట్టుబాటు కాలేదన్నారు. రైతులందరు అప్పుల ఊబిలో కూరుకుపోయా రన్నారు. చాలా మంది రైతులు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రైతులు ఆత్మహత్యల్లో జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్ మూడవ స్థానంలో ఉందన్నారు. అందువలన రైతులకు అప్పులు ఇచ్చే నాధుడు కరువయ్యారన్నారు. బీజేపీ పాలనలో వంట సిలిండర్ ధర పెరిగిందన్నారు. వంట గదిలోకి పోవాలంటేనే మహిళలు జంకుతున్నా రన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇంకా 15 శాతం కుటుంబీకులు కటిక దరిద్రంలో జీవిస్తున్నా రన్నారు. ఈ కుటుంబాలన్నింటినీ పేదరికం నుంచి రక్షణ పొందా లంటే ప్రతి కుటుంబానికి నెలకు రూ.6వేలు ఆర్థికసాయం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించిం దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాయలసీమలో, ఉత్తరాంధ్రలో బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి అమలు చేస్తామని దీంతో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయ న్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో వెనుకబడి అపరిష్కృంగా ఉన్న కడప జిల్లాలోని ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం ఓడరేవు, పోలవరం ప్రాజెక్టు, విశాఖ రైల్వేజోన్, విశాఖ మెట్రో, విజయవాడ మెట్రో తదితర సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రాంతీయ పార్టీలైన వైకాపా, టీడీపీ, జనసేన, బీజేపీ చేతిలో కీలుబొమ్మలని ఆ పార్టీలతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యం కాదని కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదడమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఏఐసీసీ మెంబర్ శంకర్, కడప జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసులు, కడప జిల్లా మాజీ అధ్యక్షులు నజీర్‌అహ్మద్, రాజంపేట సహాయక కమిటీ సభ్యులు మనోహర్‌బాబు, ఒంటిమిట్ట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, వెంకటేష్, భాస్కర్, లక్ష్మయ్య, శ్రీనివాస్, ఓబుల్‌రెడ్డి, మూర్తి, సురేంద్రారెడ్డి, జయన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు వీరందరు కోదండరామాలయ వెనుకభాగం నుంచి ర్యాలీగా సోమిశెట్టి మనోహర్‌బాబు ఇంటికి వెళ్లి అనంతరం కోదండరామాలయాన్ని సందర్శించారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విసిట్ లో భాగంగా ఎనిమిదో వార్డ్ శంకరాపురం ప్రాంతం నందు బుధవారం పరిశీలించారు. మొదటగా పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికలను పరిశీలించారు. ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన సమయానికి తప్పనిసరిగా వచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని, గార్బేజ్ పాయింట్లు ఎప్పటికప్పుడు తొలగించి విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు చెత్తను రోడ్లపై కాలువల నందు ఖాళీ స్థలాల నందు వెయ్యకుండా అవగాహన కల్పించాలని లేకుంటే కలుగు నష్టాల గురించి వారికి అవగాహన కల్పించాలని చెత్తను క్లాత్ వాహనాలకు ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. పారిశుద్ధ కార్మికులతో మాట్లాడుతూ వారికి కేటాయించిన యూని ఫామ్ ధరించాలని వేసవికాలం వచ్చుచున్నందున ప్రతి ఒకరికి వాటర్ బాటిల్, హెడ్ క్యాప్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొత్తగా నిర్మిస్తున్న భవనాలకు సంబంధించి రోడ్డుపై ఉన్న వేస్ట్ వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు.

18నుండి అవధూత నారాయణరెడ్డి స్వామి ఆరాధన మహోత్సవాలు



విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: శ్రీశ్రీ అవధూత నారాయణ రెడ్డి స్వామి 109వ ఆరాధన మహో త్సవాలను బ్రహ్మంసాగర్‌లో వెలసిఉన్న అవధూత నారాయణ రెడ్డి స్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు ఉగాది పండుగ పర్వదినం సంధర్భంగా 18వ తేది నుండి 19వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగు తుందని ఆలయ కమిటి సభ్యులు బొమ్ము బ్రదర్స్ ఆధ్వర్యం లో ఈ ఉత్సవాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని బొమ్ము నారాయణ రెడ్డి తెలిపారు. ప్రతి రోజు సుప్రభాత సేవలు, అభిషేకా లు, వివిధ కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు హరికథలు, గ్రామోత్సవం ఏర్పాటుచేయడం జరిగిందని వారు తెలిపారు. 18వ తేదిన శనివారం ఉదయం 6గంటలకు గణపతి పూజ, శ్రీ స్వాముల వారికి అభిషేకం, 9గంటలకు శ్రీ సత్యనారాయణ స్వాముల వారి వ్రతము, 11గంటలకు హెూమం, సాయంత్రం 4గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, రాత్రి 8గంటల నుండి హరికథ గాణ ప్రవీణ, హరికథా భారతి, రాత్రి 11గంటలకు విజయనాట్య మండలి, శ్రీకాకుళం వారిచే శ్రీ సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. 19వ తేదిన ఆదివారం తెల్లవారుజామున 4గంటల నుండి శ్రీస్వామి వారి గజ వాహనోత్సవము తదుపరి స్వామి వారికి మహానివేదన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా జెఎన్ టియులో టెక్ ఫెస్ట్-2కె23

విశాలాంధ్ర - పులివెందుల : పులివెందుల జె.ఎన్.టి.యు కాలేజి నందు బుధవారం టెక్ ఫెస్ట్-2కె23 కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె.ఎన్. టి.యు ఉపకులపతి ప్రొఫెసర్ జి.రంగజనార్ధన్ హాజర య్యారు. ఆయన మాట్లాడుతూ, నేటి సాంకేతిక రంగంలో సృజనాత్మకతతో, పోటీతత్వంతో ముందుకు రాణించాలని కోరుకుంటూ, మూడు రోజులు జరగబో యే ఈ టెక్ ఫెస్ట్-2కే23 కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహం తో, సుజనాత్మకతతో, జ్ఞానము ను సముపార్జన చేయాలని ఆకాక్షించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. వసుంధర మాట్లాడుతూ, ఈ టెక్ ఫెస్ట్ నందు జరిగే కార్యక్రమాల ద్వారావిద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించు కోవాలని ఆకాక్షించారు. అన్ని విభాగాలలో వర్క్ షాపులు,టెక్నికల్ ఈవెంట్స్, స్పాట్ ఈవెంట్స్ పేపర్ ప్రెసెంటేషన్స్ మరియు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రొఫెసర్ జి.రంగ జనార్ధన్ సి.ఎస్.ఇ విభాగమునందు ఐ.ఓ.టీ కిట్ రక్తదాన యాప్ ఆవిష్కరించారు.ఎలక్ట్రికల్ విభాగమునందు "ఫాంటమ్ క్లబ్' ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రమణారెడ్డి మరియు అన్ని విభాగాల విభాగాధిపతులు హాజరయ్యారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - కమలాపురం : మండలంలోని ఎర్రగుడిపాడు గ్రామంలో పురా తన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు తో పాటు పలు కుటుంబాల ఏర్పాటు చేసిన అన్నదాన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపురం తాహసిల్దార్ నారాయణరెడ్డి హాజరయ్యారు. తెల్లవారుజామునే ఆలయ పండితులు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీహరి, త్రివిక్రమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు హెూమాలతో స్వామి వారిని పూలమాలలతో అలంకరించారు ఆలయానికి సంబంధిత కుటుంబ సభ్యులు మొదట స్వామివారికి పంచామృత అభిషేకాలు కలశారాధనలు సుదర్శన మండ లారాధన సుదర్శన హెూమము మహాపూర్ణావతి ప్రత్యేక అర్చన కార్యక్రమా ల్లో పాల్గొన్నారు మధ్యాహ్నం స్వామి వారి భోజనాలను వడ్డించారు. మరో పక్క ప్రజలను చెక్కభజన కార్యక్రమం ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పశువుల సంతకు విశిష్ట స్పందన

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక మార్కెట్ యార్డ్‌లో పశు వుల సంత కమలాపురం జమ్మలమడుగు ప్రొద్దు టూరుతో పాటు వల్లూరు ఎర్రగుంట్ల తిప్పలూరు తదితర గ్రామాల నుండి పశువుల యజమానులు తమ పశువులతో మార్కెట్ యార్డ్ నందు విక్రయ అవిక్రియలు నిర్వహిస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎన్‌సి పుల్లారెడ్డి పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామునే మార్కెట్ యార్డ్ పశువుల సంత ఏర్పాటు విశిష్ట స్పందన లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. కమలా పురం శాసనసభ్యులు పి. రవిరెడ్డి చొరవతో మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ పశువుల సంతలో జోరుగా కొనసాగిన పొట్టేలు. మేకలు. మేకపోతులు. కోళ్ల క్రయవిక్రయా లు అధిక సంఖ్యలో కొనుగోలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధికారి డైరెక్టర్ మర్రి సుబ్బన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



జగన్ పాలనలో ముస్లిం మైనారిటీలకు ఒరిగింది వేధింపులు: టీడీపీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీఎం జగన్ పాలనలో ముస్లిం మైనార్టీలకు ఒరిగింది వేధింపులు తప్ప దాడులు, అవమానాలేనని దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అన్యాయం జగన్ మైనారిటీలకు చేశాడని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ్న రాష్ట్రంలోని వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని సొంతపార్టీనేతలే ఆక్రమిస్తుంటే జగన్ చోద్యంచూస్తున్నారన్నారు. కడపలో చంద్రబాబుకట్టించిన హజ్ హౌస్ ని శుభ్రపరిచే తీరికకూడా ఈప్రభుత్వానికి లేదన్నారు. కడప జిల్లాలో ఒక దర్గాభూమిని సజ్జల బంధువు సుబ్రహ్మణ్యం స్వాహాచేస్తే అంజాద్ బాషా ఏంచేశారని ప్రశ్నించారు. గుంటూరులో 2000గజాల వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని తనఅల్లుడికి ఇవ్వమంటున్న వైసీపీఎమ్మెల్యే ముస్తఫాపై జగన్ ఏంచర్యలు తీసుకున్నాడు అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా తాడేపల్లిప్యాలెస్ లో ముస్లింమత పెద్దలతో జరిపిన ఉత్తుత్తి సమావేశంతో మైనారిటీలకు ఒరిగేదేమీ లేదని, ముస్లింలకు చంద్రబాబు మేలు, మంచితో పోలిస్తే, జగన్ వారికి చేసింది శూన్యమన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల్ని అన్యాక్రాంతంచేస్తున్న సొంతపార్టీవారిపై చర్యలుతీసుకునే దమ్ము, ధైర్యం జగన్ కు ఉన్నాయా? చంద్రబాబు హజ్ హౌస్ నిర్మాణానికి విజయవాడలో కేటాయిం చిన స్థలాన్ని కూడా ఈ ప్రభుత్వంలోని వారు కబ్జాచేశారు. జగన్ యావత్ మైనారిటీ వర్గాన్నే నాశనం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్, ఫ్రూట్మండి అసోసియేషన్ అధ్యక్షుడు అంగూర్ టోపీవలిభాష, గన్ మెన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

విశాలాంధ్ర-రామాపురం: మండల కేంద్ర పరిధి లోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ద్వితీయ శ్రేణి పరీక్ష బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఈరోజు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలో 211 మంది గాను 12 మంది గైర్హాజర్ కాగ 198 మంది పరీక్ష హాజరైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చీఫ్ శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 3 గంటల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అమే తెలిపారు . ఈ పరీక్ష కేంద్రానికి మోడల్ స్కూల్. ఏపీ గురుకుల. కస్తూర్బా బాలికలు. లక్కిరెడ్డిపల్లె జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు ఈ సెంటర్లో పరీక్షలు రాస్తున్నట్లు ఆమె తెలిపారు.

కుక్కల దాడిలో జింక మృతి

విశాలాంధ్ర -రామసముద్రం: కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలో జరిగింది మండలంలోని చెంబకూరు గ్రామంలో గొర్రెల మందలోకి జింక దారి తప్పి వచ్చింది కుక్కలు జింకపై దాడి చేసి చంపేశాయి ఇప్పటికే మండలంలో రెండు జింకలు కుక్కలు దాడిలో మృతిచెందగా తాజాగా మరో జింక మృతి చెందింది.

కబ్జా కొరల్లో మద్దిలవొంక

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం మడితాడు గ్రామంలోని వంకను ఆక్రమించిన గ్రామ మైనార్టీ నాయకుడు షేక్ జలీల్ సాబ్ కుమారుడు షేక్ రూహుల్లతో పాటు అతని అనుచరులు, కలిసి వంకను ఆక్రమించారని బుధవారము సుండుపల్లె తహసీల్దారు మెహబూబ్ చాంద్ కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ వంకలో అను పూర్వపరాలు పరిశీలించిన తర్వాత బాధితులకు న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మడితాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని ఎంకేఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఎస్సై రామకృష్ణ ఇన్చార్జి ప్రిన్సిపల్ శైలజలు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో సుండుపల్లి ఎంకేఆర్ కళాశాలతో పాటు ఎంఎస్ఆర్ కళాశాల విద్యార్థులు కలిపి 245 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా వారిలో 222 మంది హాజరై పరీక్షలు రాశారని మిగిలిన వారు గైరహాజైనట్లు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. పరీక్షల చీఫ్ శాంతయ్య డిపార్టెంటల్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిట్టింగ్ స్క్వాడ్ తో పాటు ఫ్లేయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు నిర్వహించి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించినట్లు అధికారులు తెలియజేశారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి బుధవారం జరిగిన వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ల సమావేశంలో పలువురు జిల్లా కన్వీనర్ లు, నియోజక వర్గ మండల కన్వీనర్ లు మాట్లాడుతూ ప్రజలకి ప్రజా ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న మంచి పనుల గురించి తెలియపర్చాలని, అలాగే ప్రతిపక్షాలు మరియు కొందరు అదే పనిగా విషయాప్రచారం చేస్తున్న విషయాల మీద అవగాహనా చేసుకుని ఏదీ అపద్ధం ఏదీ నిజమో ప్రజలకు చేరేలా చేసి, నిందలు వేసే వారికీ రాజ్యాంగ బద్ధంగా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ పోలి ప్రవీణ్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, యుగం ధర్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, చిరంజీవి, కిషోర్ కుమార్ రెడ్డి, భాను ప్రకాష్, సునీల్, శ్రవణ్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న కడప జిల్లా వాసుల అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లి: కర్ణాటక మద్యం తరలిస్తున్న కడప జిల్లా వాసులను మదనపల్లి బార్డర్ చెక్పోస్ట్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి సీఐ శ్రీహరి రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లి కర్ణాటక సరిహద్దులోని చీకలబైలు చెక్పోస్ట్ మార్గంలో కడప జిల్లా బద్వేలుకు చెందిన వెంకటరాముడు 29 అల్లా 40, కర్ణాటక మద్యం బాటిల్లు 10 తీసుకుని వెళుతుండగా బార్డర్ చెక్పోస్ట్ పోలీసులకు నిందితులు పట్టుబడినట్లు తెలిపారు. వారిని స్టేషన్ కి తీసుకెళ్లి విచారణ అనంతరం వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని తెలిపారు.

భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయండి

గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయండి: కలెక్టర్ గిరిష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో జరుగుతున్న భూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని,ఎర్త్ డిగ్గర్స్ ను ప్రతి డివిజన్ కు ఒకటి ఉండేలాగా చూడాలని, గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ గిరీష.. లక్కిరెడ్డిపల్లి మండలం లోని కుర్నూతల గ్రామంలో మరియు రాయచోటి మండలంలోని బొట్ల చెరువు గ్రామంలో జరుగుతున్న భూ రిసర్వే ప్రక్రియ మరియు హౌసింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా . .. భూ రీ సర్వే ప్రక్రి యను, గృహ నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కుర్నూతల గ్రామ భూ రీసర్వేని పరిశీలిస్తూ ఆయన గ్రామంలోని ప్రజలతో మాట్లాడారు. రీసర్వే గురించి వారికి ముందే తెలిపారా లేదా అని ఆయన గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు . దీనికి గ్రామస్తులు వారికి ముందే దండోరా వేసి వారికి తెలియజేశారని కలెక్టర్ గారికి సమాధానం చెప్పారు. తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను దగ్గర ఉండి త్వరగా చేయించుకోవాలని దాని వల్ల రికార్డ్స్ పక్కాగా ఉంటాయని గ్రామస్తులకు తెలియజేశారు. విలేజ్ సర్వేయర్స్ కి రీ సర్వే ప్రక్రియను త్వరగా పూర్తిచేసేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. బొట్ల చెరువు గ్రామంలో జరుగుతున్న భూ రిసర్వే పరిశీలన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్త్ డిగ్గర్స్ ని ప్రతి డివిజన్ కి ఒకటి ఉండేలా చూడాలని వాటి వల్ల రీ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి అవుతుందని అధికారులకు సూచించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న హౌసింగ్ ప్రక్రియ గురించి ఆయన గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ పట్టాల పంపిణీ ప్రక్రియలో ఏమైనా పెండింగ్ పనులు మిగిలి ఉంటే త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలన సందర్భంగా సర్వే డిపార్టెంట్ ఏడి .. జయరాజ్, విలేజ్ సర్వేయర్లు, తదితర అధికారులు పాల్గొన్నారు

మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర -రాజంపేట: మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాలలో ముందు ఉంటారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. బుధవారం మన్నూరు ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రంగాలలో సేవ చేసిన మహిళలకు శాలవాతో ఘనంగా సత్కరించి సుష్మా స్వరాజ్ పేరిట సుష్మా స్వరాజ్ సేవా రత్న అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ ప్రాంతం ఎంతో సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బాలరాజు, సుభద్ర, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, మహిళా మోర్చా నాయకురాలు రామలక్ష్మమ్మ, రాజేశ్వరి, లక్ష్మీదేవి, గంగాదేవి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే చర్యలు

ఫూట్ పాత్ ఆక్రమణలు ఉపేక్షించం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం టౌన్ పరిధిలో ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ దైవాదీనం,ఎంపిడిఓ శేఖర్ నాయక్,ఎస్సై వెంకట శివకుమార్ వాహన దారుల ను హెచ్చరించారు. బుధవారం వారు గాలివీడు గేటు నుండి బస్టాండ్ వరకు ప్రధాన రహదారిపై సంచరిస్తూ ట్రాఫిక్ సమస్యపై ఆరా తీశారు.మరీ ముఖ్యంగా ఫూట్ పాత్ వరకు ఆక్రమించి మెటికలు నిర్మించడం,దుకాణ సామాగ్రి వుంచడం వంటి చర్యలపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.పేరుకు నాలుగు వరసల రహదారి అయినప్పటికీ ద్విచక్ర,నాలుగు చక్రాల వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చెయ్యడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు పిర్యాదు చెయ్యడంతో తీవ్రంగా పరిగణించిన రెవెన్యూ,పోలీస్ యంత్రాంగం శనివారం లోపు ఫూట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించాలని సూచించారు.లేనియెడల కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు,వీఆర్వో లు,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: పుంగనూరు గంగ జాతరకు వెళుతూ రోడ్డు ప్రమాదం జరిగి ఓ వ్యక్తి తీవ్రంగాయ పడ్డాడు. పుంగనూరు మండలంలో బుధవారం జరిగిన ఘటనకు సం బంధించి ఎస్సై మోహన్ కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చౌడేపల్లి మండలం లోని పెద్ద ఎల్లకుంట్లకు చెందిన గంగులప్ప కొడుకు రామయ్య45 బుధవారం పుంగునూరు జరుగుతున్న సుగుటూరు గంగమ్మ జాతరకు బైకులో బయలుదేరారు. స్కూటర్ మార్గ మధ్యంలోని పుంగనూరు మండలం మేలుపట్ల వద్దకు వెళ్ళగానే ఎదురుగా వస్తున్న టాటా ఏస్ వాహనం వేగంగా వచ్చి బైకును ఢీకొనడంతో బైకు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న స్థూలం మీద పడ్డాడు. ఈ ప్రమాదంలో రామయ్యకు సూలం గుచ్చుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి బాధితున్ని చికిత్సల నిమిత్తం హుటాహుటిన 108లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పడంతో కుటుంబీకులు వెంటనే అతని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ముజీబ్ కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గుండెపోటుతో మృతిచెందిన ముజీబ్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మాజీ టీటీడీ సభ్యుడు, రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణం భట్టువీధిలో నివసిస్తున్న షేక్ ముజీబ్ గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి సుగవాసి ప్రసాద్‌బాబు వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సుండుపల్లెలో మెగా రక్తాదాన శిభిరం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రంలోని మొహమ్మదియా మస్జీద్‌లో సంఘసేవకులు డా.సయ్యద్ అహ్మద్ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో 53 మంది యువకులు స్వచ్ఛందంగా యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన మండల ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి రక్త దానం చేయడం చాలా పుణ్యకార్యం అని ఈ వేసవిలో రక్త కొరత తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శివరంలో పాల్గొన్న రక్త దాతలు అందరికీ ఆయన పేరుపేరునా అభినందించి, ఎప్పుడు ఎవరికి రక్తం అవసరం వచ్చినా యువత ఇలాగే ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహల్ రహీంబాషా, సిద్దేశ్వర, నాగరాజా, మజహార్, అంజద్, సమీర్, ఆఫ్తాబ్, హరి, ఈశ్వర్, మొహమ్మద్, అఫ్జల్, నయీమ్, సలీం, షరీక్, సమీ, నవీన్, రియాజ్, మస్తాన్,అషు,దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రవీంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అడబిడ్డను చిదిమేస్తే - భవిష్యత్తు అందకారమే

విశాలాంధ్ర-పీలేరు: పుట్టే బిడ్డ ఆడ, మగ ఇద్దరిలో ఎవరైనా ఒకటే అనే ఆరోగ్య కర ఆలోచనకు మనందరం చేయూత నిద్దామని వి.ఓ లీడర్లను డాక్టర్ చంద్రశేఖర్ విన్నవించారు. బుధవారం పీలేరు పట్టణ స్త్రీ శక్తి భవనంలో నిర్వహిస్తున్న సమావేశంలో ఆడబిడ్డ రక్షణకు చేయూత నిద్దాం అంశముపై చంద్రశేఖర్ వి.ఓ. లీడర్లకు వివరించారు.నేడు మగ పిల్లలకంటే ఆడ బిడ్డల శాతం తక్కువగా ఉన్నారనే అంశం బాధను కలిగించే అంశం అయినప్పటికీ ఆడ, మగ,సంఖ్య సమాన స్థాయికి మార్చగలిగే నైపుణ్యం ముక్యంగా స్త్రీలకు సంపూర్ణాంగా ఉందని, ఆ దిశగా ప్రతి ఒక్కరు ఆలోచించాలని, లేనిచో సమాజములో అసమానతలు చోటుచేసుకుని, మానవాలి మనుగడకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదంవుండని,స్కానింగ్ సాధనాల ద్వారా అడ శిశువని తెలుసుకుని,అబార్షన్ చేయించుకునే ఆశాస్త్రియా విధానానికి స్వస్తి చెప్పాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య,సి.హెచ్.ఓ.లు అయేషా సుజాత,ఏ. పి.ఓ.లు, సంఘమిత్రలు, సంఘ లీడర్లు,పాల్గొన్నారు.

18న వాహనాలు వేలంపాట

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ రకాల పట్టుబడ్డ వాహనాలను ఈనెల 18వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎస్సై వినోద్ కుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు ఈ వేలంపాట్ల పాల్గొని వాహనాలను దక్కించుకోవచ్చు అన్నారు. గతంలో లైసెన్స్ ఇతర పత్రాలు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసామని ఈ వాహనాలు సీఐ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

పీలేరులో టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: నియోజకవర్గ కేంద్రమైన పీలేరులో టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పీలేరు, మదనపల్లె, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో రైతులు ఎక్కువగా టమాట సాగు చేస్తున్నారని, అయితే ఒక్కో సారి ధరలు పూర్తిగా క్షీణించి నష్టపోవడం జరుగుతోందన్నారు. టమాట రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం తోపాటు టమాట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా సాంప్రదాయ పంట అయిన వరి ఎక్కువగా సాగు చేస్తున్నారని, గిట్టుబాటు ధరలు లేవని కూలీల భారం అధికంగా ఉందని తెలిపారు. వరికి ప్రత్యామ్నాయంగా వాణిజ్య పంటలు, ఉద్యానపంటలు, నూనెగింజల సాగు ప్రోత్సహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

కుక్కల దాడిలో గాయపడ్డ ధనుష్‌ని పరామర్శించిన బత్యాల

మానవతా దృక్పథంతో పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రానికి చెందిన ధనుష్ పిచ్చికుక్క దాడిలో గాయపడి తిరుపతి నగరంలోని హేలియోస్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ ఉండగా బుధవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు హాస్పిటల్ కు వెళ్లి ధనుష్ ను పరామర్శించి వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి వెంటనే స్పందించి ధనుష్‌ను తిరుపతి హేలియోస్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించి వారి కుటుంబసభ్యులకు భరోసా కల్పించి మానవతా దృక్పథంతో పనిచేస్తున్నారు. కుక్కల బెడద ఎక్కువైందని చట్ట ప్రకారం పశుసంవర్ధక శాఖ వారికి కుక్కలు పట్టించి వాటికి సంతాన ఉత్పత్తి కలగకుండా ఇంజక్షన్లు వేసి వదలాల్సిన పరిస్థితి ఉందని., అలా చేయకపోవడంతో వీధి కుక్కలు పెరిగిపోతున్నాయన్నారు. పట్టణంలో కుక్కలు పట్టుకోవడంలో తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొన్ని రోజుల క్రితం మందపల్లి హరిజనవాడకు చెందిన ఓ నిరుపేద దళిత కుటుంబీకుడైన ఊట్ల చంద్ర గొర్రెలు మేపుకొని జీవనం సాగించేవాడని వాటిలో 15 గొర్రెలను కూడా కుక్కలు అతి దారుణంగా చంపేశాయన్నారు. నందలూరు మండలంలోని చింతకాయలపల్లిలో ఇంకా పలు చోట్ల కుక్క దాడి వల్ల గొర్రెలు ,మేకలు మృతి చెందిన సంఘటనలు అనేకం ఉన్నాయి అన్నారు. పట్టణంలో వాకింగ్‌కి వెళ్లి వస్తున్న ఒక టీచర్‌ని, పెనగలూరు నుండి వస్తున్న భార్యాభర్తలు ఇద్దరూ కుక్కను తప్పించబోయి పోలు గుద్దుకుని కాళ్లు విరిగాయని, చిట్వేల్ మండలం నేతివారిపల్లిలో ఒక వృద్ధురాలిపై కూడా కుక్కలు దాడి చేశాయని తెలియజేశారు.ఇప్పటికైనా పట్టించుకోకపోతే చాలామంది కుక్కల బారిన పడి గాయాలపాలై మృతి చెందే పరిస్థితి ఏర్పడుతుందని గుర్తు చేస్తూ వెంటనే ప్రభుత్వం వాటిపై తగిన చర్యలు తీసుకొని అలాంటి కుక్కల పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే కుక్కల సంతతి పెరగకుండా వాటికి గర్భనిరోధక టీకాలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, కోట శంకర్, శింగనమల నాగార్జున, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకుంటున్న మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర - రాజంపేట: పిచ్చి కుక్క దాడిలో గాయపడి తిరుపతి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఏడేళ్ల బాలు డు ధనుష్ కు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి కోరారు. బుధవారం తిరు పతికి వెళ్లి ధనుష్ ను పరామర్శించి కుటుంబ సభ్యులతో మాట్లాడా రు. ధనుష్ కోలుకున్నంతవరకు హాస్పిటల్ కు అయ్యే ఖర్చు మొత్తం తన సొంత డబ్బుతో చెల్లిస్తానని తెలిపారు. ఈ మేరకు నిన్నటి నుంచి అయిన హాస్పిటల్ బిల్లులను చైర్మన్ చెల్లించారు. వీరి వెంట మునిసిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్లు న్యామతుల్లా, డొంక సురేష్,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి టిడిపి, వైసిపి రాహు-కేతువులు

సీఎం జగన్ విఫలం: తులసి రెడ్డి

విశాలాంధ్ర-రాజంపేట: రాష్ట్రానికి వైసీపీ, టిడిపి పార్టీలు రాహు కేతువులు లాంటివని.. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందారని కాంగ్రెస్ మాజీ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి వ్యాఖ్యానిం చారు. బుధవారం రాజంపేట నందు ఆరు మండలాలకు చెందిన కార్యకర్తలతో నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తులసి రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ వై.యస్ జగన్ బాబాయ్ వివేకానంద రెడ్డి హత్య కేసును రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఛేదించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి పార్టీ కీడు చేయలేదని, మేలే చేసిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలన వలన అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయిందని.. మరమ్మతులకు నిధులు ఇవ్వకపోవడంతోనే అలా జరిగిందని ఆరోపించారు. వరదల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఒక్క హామీ కూడా నేటికీ నెరవేర్చలేదని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన జోడోయాత్రతో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం సంతరించుకున్నదని.. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌతమ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మందులపైన 90శాతం రాయితీ ఇవ్వాలి : సిపిఐ

విశాలాంధ్ర-చిట్వేలి : కొన్ని రకాల అనారోగ్య కారణాల వలన చాలామంది ఆరోగ్య నిమిత్తం ప్రైవేట్ హాస్పిటలకు పోవడం జరుగుతుంది. అక్కడ వాళ్ళ ఆరోగ్య పరిస్థితిని బట్టి డాక్టర్లు మందులు ఇవ్వడం జరుగుతుంది. అయితే ఈ ఆరోగ్య నిమిత్తం కొనవలసినటువంటి మందులకు వ్యక్తులు నెలకు వేల రూపాయల్లో ఖర్చు చేయాల్సిన బాధాకరమైన పరిస్థితి ఏర్పడుతుంది అని జిల్లా రైతు సంఘం నాయకులు మలిశెట్టి జతిన్ అన్నారు. పేద మధ్యతరగతి వ్యక్తులు అదేవిధంగా పేద మరియు మధ్య తరగతి వృద్ధ దంపతులకు ఈ ఆరోగ్య నిమిత్తం కొనేటటువంటి మందుల ధరలు తలకు మించిన భారం అవ్వడంతో అందుకోసం అప్పులు చేసి వడ్డీలు కూడా కట్టాల్సినటువంటి పరిస్థితి ఎంతోమంది ఎదురుకో వడం జరుగుతుంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ఈ ఆరోగ్య నిమిత్తం కొనేటటువంటి మందులపైన పేటెంట్ హక్కులు కలిగివున్నది మందులపై కూడా 90% రాయితీ ఇచ్చిపేద మధ్య తరగతి ప్రజలను ఆదుకోవాలని కోరారు.

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కలికిరి: కలికిరి ఇందిరమ్మ కాలనీ లో ఎలిమెం టరీ స్కూల్ లో ఉపా ధ్యాయుడు గా విధులు నిర్వహిస్తున్న రామ కృష్ణ బాధ్యతా రాహి త్యంగా ఉంటూ పిల్లలను ఇష్టానుసారంగా చితకబదుతూ ఉన్నారని ఇతని దెబ్బలు భరించలేక చాలామంది పిల్లలు స్కూల్ కి వెళ్ళమని మారం చేస్తూ స్కూల్ నిలిపేస్తాము అంటున్నారు అని పలువురు తల్లి తండ్రులు వాపోయారు,ఇతనిపై పూర్వంకూడా పిర్యా దులు ఉన్నాయి మెమో కూడా ఇచ్చారు అతని లో ఎలాంటిమార్పు లేదు ,ఈ రోజు 1వ తరగతి చదువుతున్న విద్యార్థిని మొబీనా ను కొట్టడం జరిగింది ఆ అమ్మాయి స్కూల్ కి వెళ్ళాను సర్ కొడుతున్నాడు అని ఏడవగా స్కూల్ కమిటీ సభ్యులతో మాట్లాడి 9వ వార్డు సభ్యులు వేంపల్లి ఖాదర్ బాషా కలిసి పాప తల్లితండ్రులు మౌలాలి కలసి మండల విద్యాశాఖ అధికారి రంగనాథ రెడ్డి పిర్యాదు చేయడం తో టీచర్ రామకృష్ణ పై తప్పకుండా చర్యలు తీసుకుంటాము అని హామీ ఇచ్చారు.

ఘనంగా జేఎన్టీయూ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర కలికిరి : జేఎన్టీయూ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కలికిరి కళాశాలలో దశ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వారం రోజులు పాటు నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో మంగళవారం హాబీస్ ఎక్స్పో కార్యక్రమం నిర్వహించారు. హాబీస్ ఎక్స్పో కార్యక్రమంలో ఆర్ట్స్, క్రాఫ్ట్, జ్యువలరీ కలెక్షన్స్, ఫోటోగ్రఫీ, హెయిర్ స్టడీ ఇంగ్, మెహందీ డిజైనింగ్, ఫుడ్ గ్రిన్స్ వంటి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 39 టీమ్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఏడు రోజులు పడి తిరిగే దశ వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో ఉన్న కళలను వెలికి తీయటానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. మరో నాలుగు రోజులు పాటు దొరికే వివిధ కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు ఇలాగే చురుగ్గా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రిన్సిపాల్ హెచ్వోడీస్, అధ్యాపక బృందం పరిశీలించి అభినందించారు.